## ఏపీలో ఏం జరిగిందో చూశారుగా..

మొదటి పేజీ తరువాయి

ఉప ఎన్నికలు జరగడం ఖాయమని.. కడియంతోపాటు అందరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీ ఫిరాయించిన వారికి పరాభవం తప్పదని కేటీఆర్ విమర్శించారు.

రోడ్డునపడ్డ నేతన్నల కుటుంబాలు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయంగా తన మీద ఉన్న కోపంతో రాజన్న సిరిసిల్ల ప్రజల మీద, నేతన్నల మీద పగ తీర్చుకుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో నేతన్నల ఆత్మహత్యలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ఉన్నప్పుడే బీఆర్ఎస్ తరఫున రూ.50 లక్షలు పద్మశాలి ట్రస్ట్‌కు ఇచ్చి సిరిసిల్లను ఆదుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు యూనిఫామ్స్‌తో పాటు రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకకు ఇచ్చే చీరలను సిరిసిల్ల నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ దివాలాకోరు ఆలోచనల వల్ల రాష్ట్రంలోని కోటిమందికి పైగా ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు బంద్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన మీద కక్ష ఉంటే తనపైనే తీర్చుకోవాలని.. కానీ నేతన్నలను ఇబ్బంది పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## ఢిల్లీ అసెంబ్లీలో కొత్త సీటింగ్ ప్లాన్..

మొదటి పేజీ తరువాయి

తాజాగా భాజపాపై విమర్శలు చేశారు. ఆ పార్టీ నేత ఒకరు చెప్పిన మాటలు తనను షాక్ గురిచేశాయని అన్నారు. "నా అరెస్టు వల్ల ఏం లాభం దక్కిందని.. ఇటీవల నేను భాజపాకు చెందిన సీనియర్ నేతను అడిగాను. ఆయన చెప్పిన మాటలు విని నేను షాక్ అయ్యా. దిల్లీలో పాలన పట్టాలు తప్పిందని, పనులు ఆగిపోయాయని ఆ నేత బదులిచ్చారు. దిల్లీలో పనులు ఆగిపోయేలా చేసి, పాలన పట్టాలు తప్పేలా చేసి, ప్రజలకు అసౌకర్యం కలిగించడమే వారి ఉద్దేశమా? దిల్లీ ప్రజలారా మీరు ఆందోళన చెందొద్దు. నిలిచిపోయిన పనులన్నీ మళ్లీ మొదలవుతాయి. అన్ని సమస్యలు తొలగుతాయి. జైల్లో కూడా యాక్షన్ మోడ్‌లోనే ఉన్నాను" అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. దిల్లీ అసెంబ్లీ సీటింగ్ మారింది. నూతన ముఖ్యమంత్రి ఆతిశీకి మొదటి సీటు కేటాయించారు. గతంలో ఆ నంబర్ 19గా ఉండేది. ఇంతకాలం తొలిసీటులో కూర్చున్న ఆయనకు 41వ సీటు కేటాయించారు. మిగతా మంత్రులు, ఎమ్మెల్యే సీట్ల స్థానాలు కూడా మారాయి. ఇదిలా ఉంటే.. ఆతిశీ సీఎం పదవిని చేపట్టినా కేజ్రీవాల్ కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. "నాకు ప్రస్తుతం భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది. రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్‌ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో దిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నా. ఆయన తిరిగివచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుంది" అని ఆతిశీ అన్నారు.

## అమెరికాను వణికిస్తున్న హరికేన్ హెలెన్

మొదటి పేజీ తరువాయి

మెక్సికో తీరం నుంచి అమెరికాలోని ఫ్లోరిడా దిశగా హరికేన్ హెలెన్ దూసుకెళ్తోందని యుఎస్ నేషనల్ హరికేన్ సెంటర్(ఎన్‌హెచ్‌సీ) వెల్లడించింది. హెరికేన్ బుధవారం ఉదయానికి ఫ్లోరిడాలోని టంపాకు నైరుతి దిశలో 500 మైళ్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ ప్రభావంతో 80 కిలోమీటర్ల మేర వేగంతో గాలులు వీస్తున్నాయి. గురువారం సాయంత్రానికి హెరికేన్ కేటగిరి – 3 లేదా కేటగిరి – 4గా బలపడే అవకాశం ఉందని ఎన్‌హెచ్‌సి అధికారులు తెలిపారు. కాగా, హరికేన్ హెలెన్ ఫ్లోరిడా సిటీపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న నివాసితులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ తుఫాను ఫ్లోరిడాలోకి దాదాపు పది కౌంటీలపై ప్రభావం చూపనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుఫాను వల్ల పలు ప్రాంతాల్లో వరద నీటిలో కార్లు మునిగిపోయాయి. పెనుగాలులు, కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందని అమెరికా వాతారణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

## రెడ్‌బుక్ అమలు స్టార్ట్ అయ్యింది..

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే పింఛన్లు, మెగా డీఎస్సీ హామీలు అమలు చేశామని నారా లోకేశ్ తెలిపారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారు. పథకాల అమలుపై తమకు చిత్తశుద్ధి ఉందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని తెలిపారు. జగన్‌లా తాము పారిపోయే వ్యక్తులం కాదని వ్యాఖ్యానించారు తిరుమల శ్రీవారి లడ్డూ వివాదంపై కూడా నారా లోకేశ్ స్పందించారు. మనం ఏ మతానికి చెందిన వారమైనా అన్ని మతాలను గౌరవించాలని అన్నారు. తాము చర్చి, మసీదులకు వెళ్లినప్పుడు వారి మత విశ్వాసాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపారు. తిరుమలకు వెళ్తా అంటున్న జగన్ కూడా డిక్లరేషన్ ఇచ్చి సంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుందని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు తాను నిర్వహించిన యువగళం పాదయాత్రలో కూడా తిరుమల లడ్డూ నాణ్యత లోపంతో పాటు ఇతర సమస్యలు తన దృష్టికి వచ్చాయని లోకేశ్ అన్నారు. అందుకే అధికారంలోకి రాగానే టీటీడీని ప్రక్షాళన చేయాలని ఈవోకు చెప్పామని తెలిపారు. తిరుమలలో జరిగిన అవకతవకలను నిగ్గు తేల్చేందుకు కమిటీ వేశామని చెప్పారు. విచారణలో వాస్తవాలు బయటకు వస్తాయని స్పష్టం చేశారు.

## తిరుపతిని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్

మొదటి పేజీ తరువాయి

ఇటలీ ప్రభుత్వం 741 మంది క్యాథలిక్‌లో వాటికన్‌ను దేశంగా ప్రకటించగా 34 లక్షల మంది ప్రజలు, మూడు లక్షల కోట్ల ఆస్తులున్న తిరుపతిని ఎందుకు కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించరని అన్నారు. లేకపోతే ప్రత్యేక దేశంగానైనా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారం డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మరింత దుమారం రేపుతున్నాయని ఆరోపించారు. ఈ విషయంలో డీజీపీ, ఎస్పీలకు తగు ఆదేశాలు జారీ చేసి లడ్డూపై రాజకీయ ప్రచారం జరుగకుండా చర్యలు తీసుకోవాలని పిల్ వేసినట్లు ఆయన తెలిపారు. తిరుమల లడ్డూపై కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా తిరుమల, తిరుపతిలో శాంతి భద్రతలు పరిరక్షించాలని కోరారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కలిసి ఉండాలని , దీనిని రాజకీయం చేయవద్దని సూచిస్తూ చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు నోటీసులు పంపించనున్నట్లు పాల్ వెల్లడించారు.

## పవన్ కల్యాణ్‌ను హిందువులే కాదు.. ముస్లింలు, క్రైస్తవులూ ప్రేమిస్తారు.. .

మొదటి పేజీ తరువాయి

జనసేన సీనియర్ నాయకులు, మెగా బ్రదర్ నాగబాబు ఘాటుగా స్పందించారు. అతను మత ఛాందసవాది కాదు.. హిందూమతాన్ని గౌరవించాలి, హిందూ ఆచారాలను రక్షించాలని పాటుపడేవాడని స్పష్టం చేశారు. అందుకే పవన్ కల్యాణ్ అనే వ్యక్తిని హిందువులు మాత్రమే కాదు.. క్రైస్తవులు, ముస్లింలు కూడా ప్రేమిస్తారని చెప్పారు. నీ మతంతో పాటు సాటి మతాలను గౌరవించు, రక్షించు అని సమానత్వాన్ని చాటిందే సనాతన ధర్మమని మెగా బ్రదర్ నాగబాబు అన్నారు. ఆ ధర్మాన్నే పవన్ కళ్యాణ్ పాటిస్తాడని తెలిపారు. ఉధృత స్థాయిలో సమాజం జరుగుతున్న సమయంలో కూడా మసీదు నుంచి అజాన్ వస్తే తన స్పీచ్‌ను ఆపేసి నిశ్శబ్దం పాటిస్తాడని చెప్పారు. అది పరమతానికి పవన్ కళ్యాణ్ ఇచ్చే గౌరవం, మర్యాద అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ అనే వ్యక్తిని హిందువులు మాత్రమే కాదు, క్రైస్తవులు, ముస్లింలు కూడా ప్రేమిస్తారని నాగబాబు అన్నారు. అతను మతఛాందస్స వాది కాదు హిందు మతాన్ని గౌరవించాలి, హిందూ ఆచారాలను రక్షించాలని పాటుపడేవాడని పేర్కొన్నారు. హిందూ మత ధర్మ పరిరక్షణలో ఆయన పోరాటం క్రైస్తవుల మీద, ముస్లింల మీద కాదని స్పష్టం చేశారు. హిందూ ధర్మంలో ఉంటూ హిందు ధర్మాన్ని చులకన చేస్తూ సెక్యులర్‌వాదులమని చెప్పుకునే సూడో సెక్యులర్ వాదులను చెంపపెట్టి కొట్టడానికి, హిందూ మతం పట్ల ఉదాసీన వైఖరి అవలంబిస్తున్న కొంతమందిని తిరిగి గౌరవించరా నీ సనాతన ధర్మాన్ని అని చెప్పే నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. పవన్ కళ్యాణ్ పరిపాలనలో ప్రతి మతం ప్రశాంతంగానే ఉంటుందని నాగబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ మాటలు సూడో సెక్యులర్ వాదులకి తప్ప ఏ క్రిస్టియన్ కి ఏ ముస్లింకి బాధ కలిగించవని వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో మరో రెండురోజులు కొనసాగనున్న వానలు..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. మరికొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ కీలక నేతలు..

మొదటి పేజీ తరువాయి

ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్ బాబు, నాగులుప్పలపాడు జడ్పీటీసీ యాదాల రత్నభారతి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. కీలక నేతలు ఒకేసారి జనసేనలో చేరడంతో ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న వేళ.. కీలక నాయకులంతా వైసీపీని వీడి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. ముఖ్యంగా బాలినేని శ్రీనివాసరెడ్డి, కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేశారు. బాలినేని మంత్రిగానూ పనిచేశారు. వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డితో బాలినేనికి బంధుత్వం ఉంది. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షుడి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న బాలినేని ఆ పార్టీని కాదని జనసేనలో చేరినట్లు తెలుస్తోంది.




**శ్రీవారికి జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా మాధవీలత ఏం చేశారంటే..**

**వైసీపీకి వరుస షాక్‌లు..**

బాలినేని, కిలారు, సామినేని బాటలోనే మరికొందరు నాయకులు పయనించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరో వారం రోజుల్లో కీలక నేతలు జగన్‌కు గుడ్‌బై చెప్పి జనసేనలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజీనామా చేసిన నాయకులు సైతం టీడీపీ, జనసేనలో చేరతారంటూ ప్రచారం జరుగుతోంది. పార్టీని వీడుతున్న వారిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఫలితం లేనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జగన్ వైఖరి నచ్చకపోవడంతోనే వీళ్లంతా పార్టీని వీడుతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. కీలక నాయకులు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో కేడర్ సైతం జనసేనలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా కీలక నేతల అనుచరులు మొదట పార్టీలో చేరుతుండగా.. దశలవారీ ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీలోకి తీసుకురానున్నట్లు చర్చ జరుగుతోంది.

**నోటికొచ్చినట్లు వాగితే.. పళ్లు రాలిపోతాయ్.. జాగ్రత్త అంటూ పేర్నినానిపై ఫైర్ సందడి వాతావరణం..**

జనసేనలో వైసీపీ కీలక నాయకుల చేరిక నేపథ్యంలో మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది. బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యతో పాటు వారి అనుచరులు భారీ సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయం నిర్మాణ పనుల కారణంగా ఒక్కో నాయకుడి వెంట లోపలకు నలుగురిని మాత్రమే అనుమతించారు. భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చిన తరుణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# రేవంత్ సర్కారుపై కేటీఆర్ నిప్పులు

మొదటి పేజీ తరువాయి

అర్హతలు లేని బావమరిది కంపెనీ కి వేల కోట్ల ప్రజా సొమ్ము కట్టబెట్టడం. కుటుంబపాలన అని విమర్శించి, ఇదివరకు అడ్రస్ లేని తన అన్నదమ్ముళ్లు వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారని మభ్యపెట్టడం అని రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ తల్లికి కేటాయించిన స్థలాన్ని ఢిల్లీ బాసులకు దారాదత్తం చెయ్యడం. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం, తర్వాత చేరలేదని బుకాయించడం. ఫార్మా సిటీ రద్దు అని బయట చెప్పడం, హైకోర్ట్ లో మాత్రం రద్దు చెయ్యలేదు అని న్యాయమూర్తులను కూడా మోసం చెయ్యడం, ఇష్టారీతిన పేదల ఇండ్లు కూల్చడం, బ్రదర్ ఇల్లు మాత్రం ముట్టకపోవడం

**ఇంకా చాలా ఉన్నాయ్ చెప్పాలి అంటే' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు ఎక్కుపెట్టారు.**



మరోవైపు, నేతన్నలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు కేటీఆర్. తమ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల నేతన్నకు రూ. 3312 కోట్ల ఆర్డర్లు ఇచ్చామని, ఉపాధి కల్పనతో నేతన్నల ఆత్మహత్యలు తగ్గాయన్నారు. సిరిసిల్లను మరో తిరుప్పూరు చేయడానికి కృషి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేశారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల్లో కుంభకోణం జరిగిందని ఆరోపించారని.. దానిపై విచారణ చేయాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పామన్నారు. సిరిసిల్ల నేతన్నల తరపున తాము పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తమ పోరాటానికి నేతన్నలు కలిసి రావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# జగన్ తిరుమల పర్యటన నేపథ్యంలో కీలక ఉత్తర్వులు..

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా తిరుపతిలో ఆంక్షలు విధించారు. జిల్లాలో పోలీస్ యాక్ట్ విధించారు. ఈ మేరకు గురువారం నాడు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాలు జారీ చేశారు. అక్టోబర్ 25 వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు. అప్పటివరకు నిరసనలు, సభలు ర్యాలీలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న వార్తలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో బుధవారం వైసీపీ కీలక ప్రకటన చేసింది. తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశారని ఆరోపించింది. చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైసీపీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే శనివారం నాడు వైఎస్ జగన్ తిరుమల దర్శనానికి వెళ్తారని ప్రకటించింది. ఇది కాస్త మరో వివాదానికి దారి తీసింది. జగన్ క్రైస్తవుడు అని.. అన్యమతస్థుడు కాబట్టి డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే తిరుమలలోకి అడుగుపెట్టాలని కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తిరుపతిలో ఆంక్షలు విధించడం గమనార్హం.



# జగన్‌పై సంచలన ఆరోపణలు చేసిన బాలినేని..

అమరావతి, సెప్టెంబర్ 26: వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి.. వైఎస్ జగన్‌పై సంచలన ఆరోపణలు చేశారు. జగన్ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలవల్లే వైసీపీని వీడానని బాలినేని తెలిపారు. అంతేకాదు.. తనలాంటి సీనియర్లను జగన్ అస్సలు పట్టించుకునేవారని ఆరోపించారు. తనకు పదవులు ముఖ్యం కాదని.. విలువ, గౌరవం ముఖ్యం అన్నారు. గురువారం నాడు జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు బాలినేని శ్రీనివాస రెడ్డి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బాలినేని.. జనసేనలో చేరేందుకు తనకు అవకాశం కల్పించినందుకు పవన్ కల్యాణ్‌కు ధన్యావాదాలు చెప్పారు.

**బాలినేని కామెంట్స్ యధావిధిగా..**

'నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరాను. నేను వైసీపీలో ఉన్నా కూడా పవన్ నా గురించి మంచిగా చెప్పేవారు. నా మీద ఆయనకు ఉన్న నమ్మకానికి ధన్యవాదాలు. నా చేరిక ద్వారా కూటమిలో విభేదాలు వస్తాయని జరిగే ప్రచారంలో వాస్తవం లేదు. మా అధినేత ఏది చెబితే అదే చేస్తాను. కూటమిలోని ఇతర పార్టీల నేతలను కలుపుకుని వెళతాను. కొన్ని అసత్య ప్రచారాలు, చిన్న వివాదాలు సర్దుకుంటాయి. ప్రకాశం జిల్లాలో జనసేనను ప్రజల్లోకి తీసుకెళతాం. టీడీపీ, బీజేపీ పక్ష నేతలతో కలిసి కార్యక్రమాలు చేస్తాం. నన్ను చేర్చుకున్నందుకు తప్పకుండా పార్టీ అభివృద్ధి కోసమే పనిచేస్తాను. నా మీద కొంతమంది విమర్శలు చేస్తున్నారు. అవన్నీ త్వరలో సర్దుకుంటాయి. అందరితో కలిసి పనిచేస్తాం.' అని బాలినేని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైఎస్ జగన్ తీరుపైనా బాలినేని శ్రీనివాస రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 'జగన్మోహన్ రెడ్డికి మాలాంటి సీనియర్ నేతలంటే అసలు లెక్క లేదు. నేను వైయస్సార్‌కు వీరాభిమానిని. ఆయన అడుగుజాడల్లో పని చేశాను. జగన్మోహన్ రెడ్డి ఏక పక్ష నిర్ణయాలు మా మనసుకు కష్టం కలిగించాయి. నాకు పదవులు ముఖ్యం కాదు. విలువ, గౌరవం ముఖ్యం. నన్ను నమ్ముకున్న వాళ్ల కోసం నేను పని చేస్తా. రెండోసారి మంత్రి వర్గ విస్తరణలో అందరనీ మారుస్తాం అన్నారు. మాలాంటి కొంతమందిని మార్చి మమ్మల్ని అవమానించారు. వాళ్లు అంత గొప్పగా ఏం చేశారో.. మేమేం చేయలేదో జగన్‌కే తెలియాలి. ఆ తరువాత కూడా జగన్మోహన్ రెడ్డి చర్యలు చాలా సందర్భాలలో నన్ను బాధించాయి. అవన్నీ గతం.. ఇప్పుడు మా అధినేత పవన్ కల్యాణ్. నా పార్టీ జనసేన. నాకు జనసేనలో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు. పార్టీ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తా.' అని బాలినేని చెప్పుకొచ్చారు.



**సామినేని ఉదయభాను కామెంట్స్..**

బాలినేని శ్రీనివాస్ రెడ్డితో పాటు.. మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సైతం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సామినేని.. పార్టీకి, ప్రజలకు సేవలు అందించడంలో ముందుంటానని చెప్పారు. కూటమి పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతానని చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండా తాను జనసేనలో చేరానని సామినేని తెలిపారు. తనకు రాజకీయాలు కొత్తేమీ కాదని.. అందరితో కలిసి వెళతానని చెప్పారు. లడ్డూ విషయంలో సిట్ దర్యాప్తు జరుగుతోందని.. త్వరలోనే వాస్తవాలు బయటకొస్తాయని చెప్పారు.

## హైబ్రిడ్ వర్క్ ప్లేస్ విధానంతో అందరికీ అవకాశాల సృష్టి : సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి



నైపుణ్య శిక్షణ శాఖ, ఎంఎస్ఎంఇ డిపార్ట్‌మెంట్, ఇండస్ట్రీస్, సెర్ప్ శాఖ అధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నైపుణ్య శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైన విధంగా మానవ వనరులు సమకూర్చాలని సూచించారు. నైపుణ్య పెంపు ద్వారా పెద్ద ఎత్తున అవకాశాలు పొందే అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. హైబ్రిడ్ విధానంలో ఇంటి వద్ద నుంచే పనిచేసే కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బహుళజాతి కంపెనీలతో ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. విజయవాడలో వరదల్లో మునిగి సర్వం కోల్పోయిన బాధితులు తమకు ఉపాధి చూపించాలని కోరారని.. ఆ ప్రాంతంలో ఎటువంటి ఉపాధి కల్పన చేపట్టవచ్చనే అంశంపై పరిశీలన జరిపి కార్యాచరణ అమలు చేయాలని సిఎం అన్నారు. వివిధ కారణాలతో గ్రామాల్లో ఉండిపోయిన వారికి పనిచేసేందుకు అవసరమైన అవకాశాలను కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని, ప్రభుత్వం, పారిశ్రామిక వేత్తలు కలిసి ఈ పనిచేయాలని సీఎం అన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ తో రావాలని అధికారులకు సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, పలువురు పరిశ్రమ రంగ నిపుణులు పాల్గొన్నారు.

## రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టినా.. కాళేశ్వరం కూలిపోయింది: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి గురువారం పాల్గొన్నారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటే మొత్తం సాగునీటి పారుదల శాఖే ఉండదని పేర్కొన్నారు. "తెలంగాణ ప్రజల భావోద్వేగం వ్యవసాయం, నీరు. సాగునీటి పారుదల శాఖలో పని అంటే ఉద్యోగం కాదు.. ఓ భావోద్వేగం. ఇంజినీర్లు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలి. ప్రజల సమస్యలు తెలుసుకోవాలి" అని రేవంత్ సూచించారు.

**నెల రోజుల్లో హెల్త్ కార్డులు..**



ప్రజలందరికీ నెల రోజుల్లోనే హెల్త్ కార్డులు అందజేస్తామని రేవంత్ వెల్లడించారు. "ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేయబోతున్నాం. ప్రజల మెడికల్ హిస్టరీ వైద్యులకు అందుబాటులో ఉండేలా చూస్తాం. క్యాన్సర్‌తో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అందరికీ వైద్యం అందేలా చూడటం మనందరి బాధ్యత. వైద్య ఖర్చుల్లో ఎక్కువగా టెస్టులే ఉంటున్నాయి. క్యాన్సర్ మహమ్మారితో చాలా మంది అనేక ఇబ్బందులు పడుతున్నారు. మహమ్మారి చికిత్స పేదలకు భారమవుతోంది. రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎవరైనా ఆసుపత్రికి వెళ్తే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోగ్య గుర్తింపు కార్డులు లేకపోవడం వల్లే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. అందుకే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు తీసుకున్నాం" అని రేవంత్ తెలిపారు.

# కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి



పోలవరం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టి .నర్సాపురం మండలం అప్పలరాజు గూడెం టిడిపి సీనియర్ నాయకులు తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి మంగళగిరి క్యాంపు కార్యాలయంలో ఏపీ ట్రైకార్ చైర్మన్ గా ఎన్నికైన బోరగం శ్రీనివాస్ నీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ చైర్మన్ రవి నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తింపు అనేది ఉంటుందని ఆయన అన్నారు అలాగే సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇద్దరు కలిపి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పార్టీ లో కష్టపడిన వారికి ఎప్పుడు ఫలితం అనేది ఉంటుందని ఆయన అన్నారు. పార్టీ తల్లి లాంటిదని సామాజిక న్యాయం జరిగిందని ఆయన అన్నారు. నామినేటెడ్ పదవులు కూటమి నాయకులకి సామాజిక న్యాయంతో ఈ పదవులనేవి ఇచ్చారని ఆయన అన్నారు. ఇటీవలే వచ్చినటువంటి వరదల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మానేసి అహర్నిశలు కష్టపడి పని చేశారని ఆయన కొనియాడారు పార్టీనీ నమ్ముకుని ఉన్నటువంటి ప్రతి ఒక్క కార్యకర్తకు అలాగే పార్టీ కోసం కష్టపడినటువంటి వారికి ముందుగా అవకాశం ఇచ్చారని ఆయన అన్నారు. పార్టీ కోసం ఎవరైతే ప్రాణత్యాగాలు చేశారో వాళ్ళందరూ కూడా సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిలో ఉన్నారని ఆయన అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఐటీ శాఖలో నారా లోకేష్ అధ్యక్షతన ఎన్నో కంపెనీలు వస్తున్నాయని ఆయన కొనియాడారు. మౌలిక సదుపాయాల కల్పనతో పెద్దపెద్ద కంపెనీలు పెట్టుబడులు తీసుకొచ్చారని తెలియపరిచారు. అలాగే రానున్న రోజుల్లో తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి మంత్రి నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తూ తనదైన రీతిలో ప్రజలకు సేవ చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ నేనున్నానంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి సురేంద్రనాథ్ చౌదరికి మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా గ్రామస్తులు నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.

# రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ ఆశయాలు కొనసాగిస్తామని మండలాధ్యక్షులు సుతారి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సౌరన్న, సంఘం సభ్యులు ,సుతారి వీరేశం, సుతారి వెంకటేష్, కోరి శ్రీనివాసులు, సుతారి చిన్న వెంకటేష్, జన్ను అనిల్, జన్ను రాములు, ఇస్త్రీ అల్లేష్, కోరి కళ్యాణ్ ,సుతారి దేవమ్మ, నడిమిగేరి రాజమ్మ, ఎస్ ఐలమ్మ, ఎస్ లక్ష్మి ,ఎస్ జయమ్మ ,కోరి తాయమ్మ , తో పాటు పలువురు రజకులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి విగ్రహం లభించడం మా గ్రామ అదృష్టంగా భావిస్తున్నాం

-జడ్డంగి గ్రామంలో మంచి ముహూర్తన్న మంచి ప్రదేశంలో ప్రతిష్టిస్తాం

-తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావు



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి మడేరు ఆనకట్ట సమీపాన మడేరు వాగులో కొట్టుకువచ్చి సమీప ఇసుక దిబ్బల్లో బంగారపు వర్ణం కలిగిన ఆంజనేయస్వామి విగ్రహం ప్రత్యక్షమైందని టిడిపి నాయకులు గణజాల తాతారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విషయం తెలుసుకున్న జడ్డంగి గ్రామస్తులు తండోపతండాలుగా వెళ్లి ఆంజనేయస్వామి వారిని ఆసక్తిగా తిలకించి పూజలు చేస్తున్నారన్నారు మా గ్రామం చేసుకున్న అదృష్టంగా జడ్డంగి వాసులు భావిస్తున్నారని, స్థానిక గ్రామ పెద్దలు యువకులు చుట్టూ ఇసుక తొలగించి విగ్రహాన్ని తీసి గ్రామ సమీపాన ఉన్న రామాలయం వద్దకు తరలించామన్నారు,గ్రామస్తులు సహయ సహకారాలతో మంచి ముహూర్తాన్నా మంచి ప్రదేశంలో ప్రతిష్ఠ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్డంగి ఎస్ఐ చినబాబు,లారీ యూనియన్ ఉపాధ్యక్షులు చిలకచర్ల వీరబాబు,కొంగర నాగు,జనపరెడ్డి పండు,ముంతా మల్లేశ్వరరావు,గణజాల నారాయణరావు,గణజాల త్రిమూర్తులు,కంటపురెడ్డి సత్యనారాయణ,ప్రసాద్,కొఠారి వీరబాబు,తోట గుణ,యువకులు,మహిళలు,పోలీసు సిబ్బంది దుర్గారావు,ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

# ఈత చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

జూలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్



జూలపల్లి, సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :జూలపల్లి మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు అమరగాని చంద్రయ్య గౌడ్ బుధవారం సాయంత్రం ఈత చెట్టు పైనుండి పడగా తీవ్ర గాయాలయ్యాయి. వెన్నుపూసకు తీవ్ర గాయం కావడం తో బంధువులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వెన్నుపూస ఎముకలు విరిగాయని ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన గీతా కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని మేరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం జూలపల్లి అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ ప్రభుత్వాన్ని కోరాడు.

# ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్

ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా నాయకులు



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతినిధి అనంతరం మొహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ఢిల్లీలో జరుగుతున్న డి యూ స్ యూ ( ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్) ఎలక్షన్స్ కొరకు దాదాపుగా పది రోజుల నుండి భారతదేశానికి రాజధాని అయిన ఢిల్లీ లో ఢిల్లీ యూనివర్సిటీ ఎలక్షన్ క్యాంపెయిన్ చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీలో ఎన్ ఎస్ యు ఐ జెండా ఎగరవేయడానికి ఇంకా తెలంగాణ రాష్ట్రం నుండి మరియు కరీంనగర్ జిల్లా నుండి ఢిల్లీ యూనివర్సిటీలో చదువుతున్న తెలుగు విద్యార్థిని విద్యార్థులను కలిసి ఎన్ ఎస్ యు ఐ మేనిఫెస్టో గురించి వివరిస్తూ వాటి అంశాలైన అందరికీ అందుబాటులో విద్య, విద్వేషపూరితమైన వాటిని రెచ్చగొట్టే విభజన శక్తుల నుండి క్యాంపస్ ని కాపాడడం,స్త్రీలకు ఆరోగ్యం మరియు శ్రేయస్సును పెంపొందించడానికి ఒక సెమిస్టర్ కు 12 రోజుల ఋతుస్రావం సెలవును ప్రవేశపెట్టడం, ఆడ మగ తారతమ్యం లేకుండా మెంటల్ హెల్త్ చెకప్ లు,ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మరిన్ని స్కాలర్షిప్ అవకాశాలను అందించడం మరియు ఓబీసీ విద్యార్థులు వారి విద్యకు మద్దతుగా ఉండటం,అన్ని క్యాంపస్‌లకు షటిల్ బస్సు సేవలను అందుబాటులోకి తెచ్చి, మెట్రో స్టేషన్‌లకు అందుబాటులో ఉండేలా చేయడం,హాస్టల్ కేటాయింపు ప్రక్రియ సమయంలో ఓబీసీ రిజర్వేషన్లు సమర్థించబడటం ద్వార న్యాయమైన హాస్టల్ కేటాయింపు చేయించడం, ఫిర్యాదుల పరిష్కారం కోసం సెల్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయడం ద్వారా హింస రహిత క్యాంపస్ నీ సృష్టించడం,విద్యార్థులకు ఉచిత మెట్రో పాస్‌లు అందించి, ఆర్థిక భారాన్ని తగ్గించడం,విద్యార్థుల కోసం అన్ని క్యాంపస్‌లలోని లైబ్రరీలకు ఎల్లవేళలా యాక్సెస్ ఉండేలా చూసుకోవడం,విద్యార్థుల సౌకర్యార్థం రైల్వే రిజర్వేషన్ గణనలను ఏర్పాటు చేయడం, జాతీయ ప్లేస్మెంట్ సెల్లు ఏర్పాటు చేయడం, ఉచితంగా వైఫై ని ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన అభ్యాసం మరియు పరిశోధనకు ఉపయోగ కోసం ప్రయత్నించడం,విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి క్యాంపస్ మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయటం, మన తెలుగువారికి కావలసిన వంటకాలతో కూడిన మెస్ మరియు అన్ని రాష్ట్రాల వారికే కావాల్సిన తెలంగాణ భవన్ లాంటి భోజన వసతి కలిగిన మెస్ లను ఏర్పాటు చేయడం, మన ఢిల్లీ యూనివర్సిటీ కి సంబంధించిన ఫండ్స్ ని పారదర్శకంగా వాడుకోవడం గురించి న విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి దృష్టికి తెలియజేయడం ,యువ ప్రతిభను, ఉత్సాహ పూరితమైన పోటీల పోటీలు మరియు ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా చురుకైన భాగస్వామ్యాన్ని ప్రేరేపించడానికి ప్రతి సంవత్సరం నేషనల్ యూత్ అండ్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించడం వంటి వాటి గురించి ప్రతి ఒక్క విద్యార్థికి తెలియజేస్తూ ఎన్ ఎస్ యు ఐ నుండి అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రౌనల్ ఖాత్రి ఉపాధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న యశ్ నందల్ కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న మహిళ నమ్రత జెఫ్ మరియు సంయుక్త కార్యదర్శిగా పోటీ చేస్తున్న లోకేష్ చౌదరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తద్వారా ఎన్ ఎస్ యు ఐ జెండా ని ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎగురవేయాలని కోరుకుంటున్నానని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ మరియు కరీంనగర్ జిల్లా కార్యదర్శి పల్నాటి అభిలాష్ ఎన్ఎస్యుఐ నాయకులు సమీర్, ఫహద్ , రాజేష్, అరవింద్, అవినాష్, అజయ్ , అశోక్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం రజక జాతి గర్వించదగ్గ విషయం....

కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా, రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్....



రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని పట్టణ రజక టేలా అసోసియేషన్ అధ్యక్షులు బండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో... ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రజక టేలా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ,ఘనంగా నివాళి అర్పించి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెండ్యాల మహేష్ మాట్లాడుతూ. భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం కొంగు నడుముకు చుట్టి ఆత్మగౌరవ ప్రతీక ఎగురవేసి దొరల అహంకారనికి వ్యతిరేకంగా పోరాటం చేసి, సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రను, 10 సంవత్సరాలు దొరల ప్రభుత్వం విస్మరించినప్పటికీ ప్రజల ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సహకారంతో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సహకారంతో మహిళా యూనివర్సిటీ కి ఐలమ్మ పేరు పెట్టడం గర్వించదగ్గ విషయమని, ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేస్తామని చెప్పడం సంతోషకరమని ,తప్పకుండా రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రజక అభివృద్ధి కొరకు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేయాలని, అదేవిధంగా గోదావరిఖని కోర్టు దగ్గర చాకలి ఐలమ్మ సర్కిల్ వద్ద గోదావరిఖని బస్తీ పెద్దమనుషులు ,పెద్దపల్లి జిల్లా రజక సంఘం జేఏసీ ఆధ్వర్యంలోనే ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా, టేలా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల మహేష్ , పెద్దపల్లి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొండపర్తి సంజీవ్, రజక టేల అసోసియేషన్ అధ్యక్షులు బండి లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, ముఖ్య సలహాదారులు వడ్లూరి దేవయ్య, ఉపాధ్యక్షులు పైడి రాజయ్య, జిల్లా గౌరవ సలహాదారులు దావనపల్లి రాజేశం, రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, అసోసియేషన్ నాయకులు ముక్కెర శ్రీనివాస్ ,పసునుటి సంపత్, తోటపల్లి శ్రీనివాస్, నాంపల్లి సమ్మయ్య, నగునూరి రాజేశం, రామడుగు రాములు, బిజిగిరి వెంకటరాజ్యం, బండి రాములు ,కటుకూరు శ్రీనివాస్, బిజిగిరి రవి, మామిడి అశోక్ ,మామిడి మహేందర్, కొత్తపల్లి దేవేందర్ ,జనగాం కనకయ్య, అసోసియేషన్ సభ్యులు, రజక కుల బాంధవులు పాల్గొన్నారు.

# రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు......

-మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక....

-పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ ,సాయుధ పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ. .పెత్తందార్ల దురాగతాలను ,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొని యాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మ గౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, ఇన్స్పెక్టర్ లు రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్,మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ ఆర్ యం ను కలిసి ఏటూరునాగారం బస్ డిపో గురించి వివరించిన మాజీ ఎంపీపీ సానుకూలంగా స్పందించిన ఆర్ యం

డా .జాడి రామరాజు నేత



హన్మకొండ సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 26 గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర రోడ్ రహణా సంస్థ వరంగల్ రిజనల్ మేనేజర్ ఆర్ యం ఉదయ్ భాను ను భారతీయజానాతపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత కలిసి ఏటూరునాగారం బస్ డిపో ఎందుకు ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎంత అవసరమో వరంగల్ ఆర్ యం ఉదయ్ భాను కు వివరించారు ఆర్ యం మాట్లాడుతూ ఖచ్చితంగా ఏటూరునాగారం బస్ డిపో గురుంచి మా వంతు సహాయసహకారం అందచేస్తామని సానుకూలంగా స్పందించరాని అన్నారు అదే విదంగా ఏటూరునాగారం బస్ డిపో కావడం వలన ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి తో పాటు వ్యాపారలు అభివృద్ధి అవుతాయాని అన్నారు ఏటూరునాగారం బస్ డిపో కావడం వలన సత్తిష్గాడ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ నుండి రోజుకు లక్ష మంది ప్రయాణం చేసే అవకాశం ఉంటదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత అన్నారు అదే విదంగా పంచాయతీ రాజ్ శాఖమంత్రి స్థానిక ఎమ్మెల్యే గా తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి గా ఏటూరునాగారం బస్ డిపో కు నిధులు మంజూరు చేసి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని అన్నారు ఇప్పటికైనా తడ్వాయి మంగపేట ఏటూరునాగారం కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం కాంగ్రెస్ తెరాస నాయకులు మన ప్రాంత అభివృద్ధి కి సహకరించలని అన్నారు అదే విదంగా ఏటూరునాగారం బస్ డిపో నిర్మాణం లో ఏ మాత్రం జాప్యం జరిగిన నిరాహార దీక్ష చెయ్యడానికి సిద్ధంగా ఉన్నామని వరంగల్ ఆర్ యం కు తెలియచేయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో కన్నాయిగూడెం నాయకులు డా సమ్మయ్య అనిల్ పాల్గొన్నారు

# బహుజనుల పోరాట స్ఫూర్తి దాయక పట్టిమ చిట్యాల.....

బహుజన నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ.

129వ.జయంతి ఘనంగా నిర్వహించారు.....



రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :పాలకుర్తి రామగుండం. మండలం ఎఫ్ సి ఐ. జి పి కేట్ మడలేశ్వర్ రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 129వ. జయంతి సందర్భంగా జిపి గేట్ ఎఫ్ సి ఐ లో.బహుజన నాయకుల ఆధ్వర్యంలో. చాకలి ఐలమ్మ కి ఘన జయంతి ఉత్సవాలు నిర్వహించారు .పెద్దపెల్లి జిల్లా టి ఆర్ ఆర్ ఎస్. రాష్ట్ర రజక సంఘం వ్యవస్థాపక రామగుండం గోదావరిఖని కోర్టు చౌరస్తా చాకలి ఐలమ్మ విగ్రహ వ్యవస్థాపక నాయకులు, అధ్యక్షులు పాలడుగుల కనకయ్య మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, కనబరిచిన తెగువ ప్రస్తుత సమాజానికి, భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిదాయకం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటాలు తలుస్తూ, స్మరించుకుంటూ పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాలు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్నగర్ మడలేశ్వర రజక సంఘం గౌరవ అధ్యక్షులు నగునూరు కనకయ్య, ఉపాధ్యక్షులు పున్నం కుమార్ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ రజక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి. బొడ్డుపల్లి నారాయణ, మడలేశ్వర రజక సంఘం అధ్యక్షులు. రాపాల మల్లయ్య ,ముఖ్యర భూమయ్య ,సిపెల్లి కొమురయ్య , నేరెళ్ల ఆశ, పొట్లచెర్ల మల్లక్క ,రామగుండం దురిసెట్టి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ. కార్పొరేషన్. నాయకులు చిటబోయిన.రాజ్ కుమార్, ఆడపు రాజేశం ,బోర్ల శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, కన్నూరి శంకర్, బోట్ల స్వామి, కిష్ట స్వామి, బోట్ల పోషం ,మేకల రామస్వామి, దెబ్బట శ్రీనివాస్, ఎఫ్సిఐ నాయకులు.కందుల సతీష్ ,మానాల ప్రభాకర్, పండ్ల లక్ష్మయ్య ,గిరిని కుమార్, బండారి ప్రసాద్, భానుచందర్ ,శిలవేణి రవి ,గాజుల నర్సింగ్, సమ్మెట సురేష్, షరీఫ్ పాషా, గౌస్ ,బండి సాయి, శ్యామ్, మాధవరావు, రాంబంటు. శ్రీనివాస్, పెద్దమనుషులు, కార్పొరేషన్ పెద్దమనుషులు, బహుజన నాయకత్వం వహిస్తూ ఈ చాకలి ఐలమ్మ 129 వ జయంతి, కుల సంఘాల పార్టీల నాయకులు రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించుకొని, చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన బహుజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం..



పొన్నూరుసెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 25, 27 ,28 వార్డుల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది . మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా జరుగుతున్నాయని పట్టణంలో పలు ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు పెన్షన్ అందించమని తెలిపారు. పొన్నూరు పట్టణానికి అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.కూటమి శ్రేణులు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టణంలో అవినీతి పెరిగిపోయి అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. వందరోజుల పాలనలో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వారు సందర్భంగా తెలిపారు. తెలుగు మహిళా నాయకురాలు రమాదేవి, పట్టణ అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, తేదేపా నాయకులు షేక్ బాజీసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ ఎఫ్ సి ఎల్ లో స్థానిక యువతకు 80% ఉద్యోగాలు కల్పించాలని, డిమాండు నోటీసు పత్రాన్ని అందజేత......



రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు గురువారం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో అర్ ఎఫ్ సి ఎల్ సి.జి.ఎం.ఉదయ్ రాజ్ హంసన్ కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి స్థానికేతరులను అర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ నుండి తొలగించి వారి స్థానంలో స్థానిక యువతకు 80% ఉద్యోగాలు కల్పించాలని డిమాండు నోటీసు పత్రాన్ని అందజేశారు. అనంతరం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ లు మాట్లాడుతూ,స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే ఆశతో స్థానిక యువత, ప్రజాప్రతినిధుల ఆందోళనల ఫలితంగా ఇంతకుముందు మూతపడిన ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అర్ ఎఫ్ సి ఎల్ పేరుతో పునఃప్రారంభించబడితే, స్థానిక కర్మాగారంలోని అన్ని చోట్లా స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పించి, ఈ ప్రాంత నిరుద్యోగ యువతను ఆగం చేశారని, రామగుండంలో ఫ్యాక్టరీ పునఃప్రారంభ నిబంధనలకు తూట్లు పొడుస్తూ, స్థానికేతరులకు యాజమాన్యం ఉద్యోగాలు కల్పించిందని, స్థానికుల నుండి భూములు తీసుకోవడమే కాక ఫ్యాక్టరీ నుండి వెలువడే కలుషితమైన నీరు, గాలి ,ఇతర ప్రమాదకరమైన వాయువులు పీలుస్తున్న స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ, ఈ సందర్భంలో స్థానికేతరులందరినీ కర్మాగారం నుండి తొలగించి, స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన తదుపరి చర్యలు అక్టోబర్ 1, 2024 లోపు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆ తర్వాతి రోజు నుండి స్థానిక నిరుద్యోగ యువతకు, అర్ ఎఫ్ సి ఎల్ లో 80% ఉద్యోగాలు వచ్చేంత వరకు శాంతియుతంగా దశల వారిగా ఆందోళనలు చేపడతామని యాజమాన్యాన్ని హెచ్చరించామని అన్నారు.వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా లక్షెట్టిపేట సీఐ ఆఫీస్, లక్షెట్టి పేట్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను తనిఖీ....

-ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి.....

-క్రైమ్ రేటు తగ్గించే విధంగా సమన్వయంతో విధులు నిర్వహించాలి.....

- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్......





రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : రామగుండం పోలీస్ కమిషనర్ మొదట పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, అనంతరం లక్షెట్టి పేట్ రూరల్ సీఐ ఆఫీస్, లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరప్రాంతాల పరిశీలించారు.5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5ఎస్ ఇంప్లిమెంటేషన్ అమలు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. నామినల్ రోల్స్ ను పరిశీలించి ఎచ్ అర్ ఎం ఎస్ తనిఖీ చేసి హెచ్ఆర్ఎంఎస్ లో అలర్ట్ చేసిన డ్యూటీల ప్రకారం నామినల్ రోల్లో ఉండాలని తెలిపారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు, ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఫిర్యాది దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకుని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి వారిని బైండోవర్ చేయాలని, రాబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉంది మెరుగైన సేవలు అందించాలన్నారు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిసీటిఎన్ఎస్ (క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్కం సిస్టం) ద్వారా ప్రతి దరఖాస్తులను, యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇంస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షణ శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులకు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే హెచ్ఆర్ఎంఎస్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పంపించాలని, హెచ్ఆర్ఎంఎస్ లో ఉన్న అన్ని మాడ్యూల్స్ ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డిసిపి, ఏసిపి పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ ఎ. నరేందర్ , ఎస్ఐ సతీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-పట్టపగలే ఎమ్మెల్యేపై హత్యాయత్నామా? ఎటు పోతోంది మన రాష్ట్రం?

-తక్షణమే నిందితులను శిక్షించాలి

-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయటాన్ని మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తీవ్రంగా ఖండించారు.పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని రవిశంకర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి గాంధీ నాయకులు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటన్నారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందన్నారు.గత కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు.కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని రవిశంకర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని రవిశంకర్ డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.మా సహనాన్ని పరీక్షించొద్దని రవిశంకర్ అన్నారు.

## విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రారంభమైన ఐసీఎన్ఏఎస్సీ24 అంతర్జాతీయ కాన్ఫరెన్స్.



పొన్నూరు సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :నాన్ లీనియర్ అనాలిసిస్‌తో ఆవిష్కరణలను, పరిశోధనలను వేగంగా తీసుకెళ్లటంతో పాటు ఖచ్చితత్వం కలిగించి, సరికొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుందని ఇటలీలోని పొలిటెక్నికో డి టోరినో డాక్టర్ శాంటో బెనర్జీ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం, సెర్బ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నాన్ లీనియర్ అనాలిసిస్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్ (ఐసీఎన్ఏఎస్సీ2024)" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను హైబ్రిడ్ మోడ్‌లో (ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్) గురువారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం "ఐసీఎన్ఏఎస్సీ 2024"కు సంబంధించిన ప్రత్యేక సంచికను విడుదల చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇటలీలోని పొలిటెక్నికో డి టోరినో డాక్టర్ శాంటో బెనర్జీ మాట్లాడుతూ నాన్ లీనియర్ విశ్లేషణ సాంకేతికత,



ఇంజనీరింగ్ సమస్యల పరిష్కారం కోసం ఉపయోగ పడుతుందన్నారు. లీనియర్ పద్ధతులతో సాధ్యం కాని సమస్యలను ఇది అర్థం చేసుకుని వాటిని పరిష్కరించడానికి సహకరిస్తుందన్నారు. ఉదాహరణకు, వాతావరణ మార్పులపై లేదా భూకంపాలను అంచనా వేసే విషయాలలో నాన్ లీనియర్ అనలిసిస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నాన్ లీనియర్ సిస్టమ్స్ వాస్తవ ప్రపంచ సమస్యలకు దగ్గరగా ఉంటాయన్నారు. మన వాతావరణం, జీవవైజ్ఞానిక సిస్టమ్స్, ఆర్థిక వ్యవస్థలు వంటి అంశాలన్నీ నాన్ లీనియర్ విధానాల్లో పనిచేయడం వలన సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. వీటితో పాటు విద్యార్థులు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోగ్రఫీ, ఐవోటీ, డేటా సైన్స్ వంటి సబ్జెక్ట్‌ల మీద కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటీ దుర్గాపూర్ ప్రొఫెసర్ సమర్జిత్ కర్ మాట్లాడుతూ సైంటిఫిక్ కంప్యూటింగ్‌ను ఉపయోగించడం వలన పెద్ద గణనలతో పాటు సంక్లిష్ట సిమ్యులేషన్లతో కఠినమైన ఇంజనీరింగ్ మరియు శాస్త్రీయ పరిశోధనలు వేగవంతం చేయవచ్చునన్నారు. ఇది ఆస్ట్రోఫిజిక్స్ నుండి మెటీరియల్ సైన్స్ వరకు విస్తృతంగా ఉపయోగపడుతుందన్నారు. ఐఐటీ ధన్‌బాద్ ప్రొఫెసర్ శ్రీనివాసరావ్ పెంట్యాల మాట్లాడుతూ సైంటిఫిక్ కంప్యూటింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి చాలా ఎక్కువ గణనలను, డేటా విశ్లేషణను తక్కువ సమయంలోనే చేయవచ్చునన్నారు. ఇది పరిశోధనలకు, పరిశ్రమలకు ఖర్చును తగ్గించడంతో పాటు పరిశోధనల వేగాన్ని పెంచుతుందన్నారు. పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుపతి రావ్ పాడి మాట్లాడుతూ విద్యార్థుందరూ స్టెమ్ ( సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమేటిక్స్) కాన్సెప్ట్‌ను అర్థం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రపంచం మొత్తం మేథమేటిక్స్ మీదనే దృష్టిని కేంద్రీకరిస్తుందన్నారు. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు కూడా సైంటిఫిక్ కంప్యూటింగ్‌పై ఆధారపడి ఉంటాయన్నారు. ఇవి ఆధునిక సమస్యలకు, భారీ డేటా విశ్లేషణలకు తోడ్పడుతాయన్నారు. టాంజానియాలోని యూనివర్సిటీ ఆఫ్ డొడోమా అధ్యాపకులు డాక్టర్ జీ.శ్రీనివాస రావు మాట్లాడుతూ నాన్ లీనియర్ అనలిసిస్ మరియు సైంటిఫిక్ కంప్యూటింగ్‌లు కొత్త కొత్త ఆవిష్కరణలకు దారితీస్తాయన్నారు. ఇది పరిశోధనలను మరింత అధునాతనంగా చేయడమే కాకుండా భవిష్యత్ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త మార్గాలను చూపిస్తాయన్నారు. అలహాబాద్‌లోని ఎమ్ఎన్ఎన్ఐటీ ప్రొఫెసర్ శివ్ దత్ కుమార్ మాట్లాడుతూ మేథమేటిక్స్‌లో ఇప్పటికీ పరిష్కరించని ప్రాబ్లమ్స్ అనేకం ఉన్నాయన్నారు. వాటిలో విద్యార్థులు ఏదైనా ఒక ప్రాబ్లమ్‌ను పరిష్కరించగలిగితే వారి జీవితం స్థిరపడుతుందన్నారు. ఐఎస్ఐ కోల్‌కత్త ప్రొఫెసర్ అరుప్ కుమార్ దాస్ మాట్లాడుతూ భౌతిక, జీవ, రసాయన శాస్త్రాలలో విస్తృత అనువర్తనాలు చేయాలన్నారు. నాన్ లీనియర్ అనలిసిస్ మరియు సైంటిఫిక్ కంప్యూటింగ్‌ను ఫ్లూయిడ్ డైనమిక్స్, క్వాంటం ఫిజిక్స్, బయోలాజికల్ సిస్టమ్స్ వంటి అనేక రంగాల్లో వాడుకోవచ్చని తెలియజేసారు. సిక్కిం మణిపాల్ యూనివర్సిటీ అధ్యాపకులు డాక్టర్ అసిత్ సాహ మాట్లాడుతూ మేథమ్యాటిక్స్, స్టాటిస్టిక్స్‌లో ప్రావీణ్యం పొందిన విద్యార్థులు భవిష్యత్‌లో డేటాసైన్స్‌ను పరిశోధనాంశంగా ఎంచుకోవాలన్నారు. ప్రస్తుతం అన్ని మల్టీ నేషనల్ కంపెనీలు డేటాసైన్స్‌ను విరివిగా వినయోగిస్తున్నారని తెలియజేసారు. కాబట్టి ఇందులో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉంటుందన్నారు. ఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 500 మందికి పైగా అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొని వారి పరిశోధనా పత్రాలను ప్రచురించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా -2024 లో భాగంగా చెత్తను రీ సైకిలింగ్ చేసే ప్రక్రియపై మెప్మా ఆర్ పి లకు అవగాహన.....



సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : స్వచ్ఛతా హీ సేవా -2024 లో భాగంగా చెత్తను రీ సైకిలింగ్ చేసే ప్రక్రియపై మెప్మా ఆర్ పి లకు అవగాహన కల్పించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం మెప్మా విభాగం సిబ్బంది , ఆర్ పి లతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా తడి చెత్త , పొడి చెత్త వేరు చేయడం , తడి చెత్త ను కంపోస్ట్ గా ఇంటి వద్దనే మార్చుకునే ప్రక్రియ గురించి వివరించారు. హాజరైన వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు . ఈ సమావేశంలో రామగుండం నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు, సూపరింటెండెంట్ ఆంజనేయులు , సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ , హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , టి ఎం సి ఊర్మిళ , సి ఓ శ్వేత , ఆర్ పి లు పాల్గొన్నారు.

## హమాలీలకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి..




పొన్నూరు సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :బియ్యం గోదాం హమాలీలకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌ కర్యాలు కల్పించాలని ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరేటి రామారావు అన్నారు. నిడుబ్రోలు లోని సివిల్ సప్లయిస్ గోడౌన్ ల వద్ద సివిల్ సప్లయిస్ కార్మికులు నిరసన ప్రదర్శించారు. యూనియన్ అధ్యక్షులు పులుగు విద్యాసాగర్ అధ్యక్షత వహించారు. ఆరేటి రామారావు మాట్లాడుతు బియ్యం గోదాం లో పనిచేసే ముఠా కార్మికులకు ఈఎస్ఐ లేకపోవుట వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని పిఎఫ్ ఉన్నపటికీ దానిద్వారా ఎటువంటి క్లైంలు రావడంలేదని, 58సంవత్సరాలు నిండి 10సంవత్సరాల పిఎఫ్ పూర్తి అయిన వారికి పెన్షన్ రావలసివుండగా రావటం లేదని అన్నారు. పౌరసరరాలశాఖ లో పిఎఫ్ అధికారులు పట్టించుకోడం లేదన్నారు. ముఖ్యంగా రెండేళ్ల కొకసారి జరిగే అగ్రిమెంట్ ప్రకారం కూలిరేట్లు పెంపు 2024జనవరి ఒకటో తేదీ నుంచి అమలు చేయవలసి ఉండగా ఇంతవరకు పట్టించుకోవడం లేదన్నారు.తక్షణం కూలీ పెంపుదల జీవోను విడుదల చేసి అమలు చేయాలని అన్నారు. సొంత గోదాములు నిర్మించి హమాలీల కు భోజనం, త్రాగునీరు ఏర్పాటు చేయాలని. హమాలీల కు యూనిఫాం, కుట్టుకూలి ఇవ్వాలని దసరా పండుగ అడ్వాన్స్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమలో వల్లూరు. మధు, తుమాటి.రాజు, చిలుమూరి. చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు

## నిఘా నీడలో ములుగు జిల్లా

- సీసీ కెమెరాల ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ములుగు జిల్లా కేంద్రంలోని సిసి టివి కామైండ్ కంట్రోల్ రూమ్ లో సిసి కెమరాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు జిల్లా లో మహమ్మద్ గౌస్ పల్లి నుండి మొదలు కొని జిల్లా చుట్టూ సరిహద్దు ల వరకు ప్రతి మండలంలో ప్రతి గ్రామములో సిసి కెమెరాల ను అమర్చిడం జరిగిందని సిసి కెమెరాల మూలాన నేరస్తులను కానీ ప్రమాదాలను నివారించేందుకు సులభతరం అవుతుంది అని ములుగు జిల్లా పర్యాటక కేంద్రంగా రామప్ప దేవాలయం ఆసియాలోనే అతి పెద్ద జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ వాజేడు వాటర్ ఫాల్స్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి లాంటి అనేక పర్యాటక కేంద్రాలు ఉన్నాయని పర్యాటకుల రద్దీ దృశ్య ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మూడో నేత్రం గా సిసి కెమెరాలు పని చేస్తాయని నేరం చెయ్యాలంటే నేరస్తునికి వణుకు పుట్టాలి అని మంత్రి వర్యులు సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శభారిష్ ఐపిఎస్ గారు జిల్లా పోలీస్ అధికారులు అడిషనల్ ఎస్పీ ,డీఎస్పీ,సీఐ, ఎస్ఐ లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ 129 జయంతి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నక్క సునీల్



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ అంబెడ్కర్ కూడలి వద్ద చాకలి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులు నక్క సునీల్ ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ 129 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ వీరనారి తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి, విముక్తి కోసం,నైజాం ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి మహిళా చాకలి ఐలమ్మ ఆమె యొక్క ధైర్యం పోరాటం తిరుగుబాటు ఎందరో మహిళలకు ఆదర్శమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట్ స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రేణి కుంట్ల బిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఆదర్ శ్రీనివాస్,కండె రమేష్ మాజీ సర్పంచ్ వంగర,దళిత సంఘ నాయకులు కండే సంజీవ్, అధ్యక్షులు నక్క సునీల్, మాదిగ గజ్జల్లా రాజయ్య,గుల్లే నా కుమార్, ఎమ్మార్పీఎస్ కాదాస్ ప్రవీణ్,నాయకులు కొమ్ముల రవీందర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చిన్న వెంకటరెడ్డి పార్దేవదేహానికి నివాళులర్పించిన దద్దాల మంజుభార్గవి



కనిగిరి సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :వెలిగండ్ల మండలం తమ్మినేనిపల్లి గ్రామానికి చెందిన కర్నాటి చిన్న వెంకటరెడ్డి మృతి చెందారు. ఆయన పార్దేవదేహానికి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి గురువారం నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళు లర్పించిన వారిలో కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ దద్దాల రాములు ఉన్నారు

## రామగుండం నగరపాలక సంస్థలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు......



రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని , రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ,రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్ , సెక్రెటరీ రాజు కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , కొలిపాక సుజాత , శంకర్ నాయక్ , బాల రాజ్ కుమార్ , దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు , నగునూరి. సుమలత , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , కల్వల సంజీవ్ , దుబాసి మల్లేష్ , నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఆంజనేయులు , సీనియర్ అసిస్టెంట్ మనోహర్ , ఎ ఇ లు మునీందర్ , మీర్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితిలోడుతో ప్రయాణించాలి

## ఎస్సై మాధవరావు



హనుమంతునిపాడు సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : పరిమితి లోడుతో ఆటో డ్రైవర్లు ప్రయాణించాలని హనుమంతునిపాడు ఎస్సై కే. మాధవరావు తెలిపారు. గురువారం కనిగిరి కంభం రోడ్డులో ఆటో మరియు ద్విచక్రవాహన దారుల వాహనపత్రాలను ఆయన తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరు వాహన లైసెన్స్ కలిగిఉండాలని అలాలేనియడలవారిపైచర్యలుతీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా ర్యాలీ



రేపల్లె సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు నాణ్యతలో జరిగిన అవకతకలకు నిరసనగా జనసేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయచిత్త దీక్షకు మద్దతుగా గురువారంపట్టణములో ర్యాలీ నిర్వహించారు. జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆద్వర్యంలో పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వినాయకుడి గుడి వద్ద నుండి ర్యాలీని ప్రారంభించారు. మార్కెట్ సెంటర్ మీదుగా తాలూకా సెంటర్ నెహ్రూ విగ్రహం సెంటర్ నుండి, పద్మావతి సెంటర్ మీదుగా ఉప్పూడి రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం టీడీపి నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ మతాలకు సంబంధించిన విశ్వాసాల పట్ల ప్రజలు గౌరవ మర్యాదలు కలిగి ఉండాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. రథాలను కాల్చివేయడం ఆలయ గోపురాలను తొలగించడం లాంటి సంఘటనలు అనేకం చూసామని చెప్పారు. ప్రస్తుతం తిరుమలలో శ్రీ ఏడుకొండల స్వామి వారికి పరమ పవిత్రమైన లడ్డు ప్రసాదములు జంతువుల కొవ్వులను కలిపి హిందూ మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. కూటమి ప్రభుత్వం మత విశ్వాసాలను గౌరవిస్తూ ఏ మతంపై మత విశ్వాసాలపై దాడులు జరిగిన పోరాడేందుకు సిద్దంగా ఉందని తెలిపారు. ర్యాలీలో బ్రాహ్మణ సంఘాలు, పూజారులు, ఆర్యవైశ్య సంఘాలు, విశ్వబ్రాహ్మణ సంఘాలు, జనసేన బిజెపి, టిడిపి, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# మద్దతు ధర పెంచి చెరుకు రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యం ఆదుకోవాలి

## కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరుకు రైతులు పడుతున్న కష్టాలను ఫ్యాక్టరీ యాజమాన్యం గుర్తించి మద్దతులను పెంచి రైతులు నాదుకోవాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండలం చంద్రఘడ్ గ్రామంలో కృష్ణవేణి చెరుకు రైతుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య వక్తలుగా కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న జిల్లా కమిటీ సభ్యులు పి రవి జి సుధాకర్ రెడ్డి హాజరయ్యారు, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా సూరు నల్ల రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి శివారెడ్డి జి సత్య రెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ కోశాధికారిగా పల్లె సత్యారెడ్డి సహాయ కార్యదర్శిలుగా బి చంద్రుడు కర్ర సుదర్శన్, సలహాదారులుగా ఎం అశోక్ హెచ్ శంకర్ హెచ్ భీమన్న కమిటీ సభ్యులుగా టీ రాయుడు బి జనార్ధన్ పి రామ్ రెడ్డి జయరాములు ఎం రాంరెడ్డి సూర్ ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ కమిటీ ఈ క్రింది చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరింది గత నాలుగైదు సంవత్సరాలుగా కృష్ణవేణి యాజమాన్యం చెరుకుదర పెంచనందున టన్నుకు రూ,3340 రూపాయలు ఇవ్వడం వల్ల ఎరువుల పురుగు మందుల కోతల ధరలు విపరీతంగా పెరిగినందున, కోతల ధరలు అధికారులు అదుపు చేయనందున చెరుకు రైతులు చెరుకు పంట గిట్టుబాటుకానందున నష్టం వస్తునందున ఇతర పంటలైన వరి, పత్తి ,కంది, మిర్చి, మినుము ,ఆయిల్ ఫాం పంటల వైపు చెరుకు రైతులు బొగ్గుచూపుతున్నారని అన్నారు. యాజమాన్యానికి ధర పెంచమని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం సంఘం పలుమార్లు చర్చ సమయంలో కోరినా యాజమాన్యం చెరుకుదర పెంచలేదు. 4,26000 వేల టన్నులు గానుగ అడిగిన పరిశ్రమ ప్రస్తుతం లక్ష 40 వేల టన్నులు గానుగ ఆడవలసిన పరిస్థితి వచ్చింది. కృష్ణవేణి యాజమాన్యం అధికారులు ఇప్పటికైనా 2024,2025, సీజనుకు గిట్టుబాటు ధరను ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం కమిటీ పలు తీర్మానాలను చేసింది. కటింగ్ ట్రాన్స్పోర్ట్ ఎద్దుల బండిఅన్ని ఫోను టన్ను చెరుకు 3500 ఇవ్వాలి లేదా గిట్టుబాటు ధర 4800 ఇవ్వాలి. రైతుల్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి యాజమాన్యం రైతు సంఘం చర్చల్లో నిర్ణయించిన ధరకే కోతలు సీరియల్ గా కోయించాలి. వేరు పురుగును పూర్తిగా నివారించి పంట నష్టం కాకుండా చూడాలి.అధిక టెన్నేజీ వచ్చే విత్తనాన్ని రైతులకి ఇచ్చి 50,60,70,80, టన్నులు వచ్చే విధంగా దిగుబడి పెంచాలి.విత్తనం చెరుకు డబ్బులు 45 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేయాలి పైసమస్యలను పరిష్కరించి యాజమాన్యం పరిశ్రమకు తగినంత చెరుకు అభివృద్ధికి కృషి చేయాలని చంద్రఘడ్ గ్రామ కమిటీ కోరింది.

# రేపల్లె ప్రాంతంలో బహుజన ఉద్యమాలకు ఊపిరి పోసిన పెనుమాల సుబ్బారావు

## జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ



రేపల్లె సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :రేపల్లె పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా రేపల్లె ప్రాంతంలో బహుజన కార్మిక వర్గాల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ రేపల్లె ప్రాంతంలో ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసినటువంటి వ్యక్తి పెనుమాల సుబ్బారావు నేడు మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన పోరాట స్ఫూర్తి మరువలేనిదని జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రేపల్లె అసెంబ్లీ ఇన్చార్జి దోవా రమేష్ రాంజీ కొనియాడారు. గురువారం లోరేపల్లె పట్టణం ఉప్పూడి రోడ్డు 13వ వార్డులో పెనుమాల సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాంజీ మాట్లాడుతూ 1994లో మాన్యశ్రీ కాన్షిరాం బహుజన రాజకీయ సిద్ధాంతానికి ఆకర్షితుడై బహుజన సమాజ్ పార్టీలో అనేక సంవత్సరాలు కొనసాగిన పిదప ర2022 వ సంవత్సరంలో మాజీ న్యాయమూర్తి హైకోర్టు ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ స్థాపించినటువంటి జై భీమ్ రావు భారత్ పార్టీ ఈ రాష్ట్రంలో అణగారిన వర్గాలపై జరుగుతున్నటువంటి దాడులు హత్యకాండలపై వెలుగెత్తి పోరాటం చేస్తున్నటువంటి విధానాలు నచ్చి డిఎస్పి కి రాజీనామా చేసి జై భీమ్రావు భారత్ పార్టీలో చేరినారని పెనుమాల సుబ్బారావు యొక్క ఉద్యమ అనుభవాన్ని పరిగణలోనికి తీసుకున్నటువంటి పార్టీ అధినాయకత్వం తక్కువ కాలంలోనే పెనుమల సుబ్బారావుకు బాపట్ల పార్లమెంటు ఇన్చార్జిగాను పార్టీ క్రమశిక్షణ కమిటీ లోను సభ్యులుగా నియమించడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఆయన మరణించి నేటికీ ఏడాది కావస్తున్నప్పటికీ ఆయన ఆశించినటువంటి ఉద్యమ పందాను రేపల్లె ప్రాంతంలో విడనాడకుండా సుబ్బారావు ఆశయ సాధనకు జైభీమ్ రావ్ భారత్ పార్టీ కృషి చేస్తుందన్నారు. పెనుమాల సుబ్బారావు చిత్రపటానికి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతారులంక శివ వెంకటేశ్వరరావు రేపల్లె మండల కన్వీనర్ కర్రా బాబురావు కుటుంబ సభ్యులు పెనుమాల క్రాంతి కిరణ్ దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పెనుమాల సుబ్బారావు ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు 13వ వార్డులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు...

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో చేవెళ్ళ శాసనసభ్యులు కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవాళ్ల సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : చేవెళ్ళ మండలం కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించిన స్థానికశాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తికి ప్రతీక. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శమని తెలిపారు. రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు చిట్యాల ఐలమ్మ అని అన్నారు. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమం లో భాగస్వామ్యం కావడంలో ఆమె స్ఫూర్తి ఎక్కువ అని తెలిపారు. ఉద్యమ పోరాటంలో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణకు పాల్పడితే కఠిన చర్యలు



రేపల్లె సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో హేల షారోన్ అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆర్డీఓ హేల షారోన్ మాట్లాడుతు.. ప్రభుత్వ నూతన ఇసుక విధానం అమలులోనికి వచ్చేంతవరకు నదీ పరీవాహక ప్రాంతాల్లో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే ఇసుక తవ్వకాలు జరిపే రీచ్ ల సమీపంలో పోలీసు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక టీం లను ఏర్పాటు చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఏడు చెక్ పోస్టులను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసామని చెప్పారు. గతంలో ఇసుక తవ్వకాలు జరిపే రీచ్ ల వద్ద అధికారులను పెట్టేవారని, ప్రస్తుతం అందుకు భిన్నంగా ఇసుక తరలించే ముఖ్య రోడ్ల కూడళ్లలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతర నిఘా ఏర్పాటుతో పాటు, ప్రధాన రీచ్ ల వద్ద గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన ఇసుక విధానం ప్రభుత్వం పని చేస వరకు, టైరు బండ్ల వరకు మాత్రమే వారి సొంత అవసరాల కొరకు ఉచిత ఇసుకను తవ్వకొని తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించామన్నారు. టైర్ బండ యజమానులు కూడా ఆయా గ్రామ పరిధిలోనే ఇసుకను తరలించే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ 15 తర్వాత కొల్లూరు మండలం గాజులలంక, జువ్వలపాలెం గ్రామాలలో రెండు రీచ్ లకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. వరదల కారణంగా ఇసుక గుట్టలు అధికంగా కుట్టుకొని రావడం చేత రానున్న రోజుల్లో మరికొన్ని రీచ్ ల ఏర్పాటు కు అధికారులు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఇసుక తరలించే వారికి పోలీసు వారు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని తాసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, వీఆర్వోలు, పంచాయతీరాజ్ పోలీస్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ 2024 ఎనర్జీ కన్జర్వేషన్, పవర్ ఎక్సలెన్స్ అవార్డ్స్ అందుకున్న రామగుండం ఎన్టీపీసీ.....




రామగుండం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) :ఎన్టిపిసి రామగుండం ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ అవార్డ్స్ 2024లో ఎనర్జీ కన్జర్వేషన్, పవర్ ఎక్సలెన్స్లో బహుళ గౌరవాలతో విజయం సాధించింది.ఎన్టిపిసి రామగుండం సెప్టెంబర్ 2024న జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ అవార్డ్స్ 2024న జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్షిప్ అవార్డ్స్లో బహుళ ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెలుచుకోవడం తమ విజయానికి మారో నాంది, న్యూఢిల్లీ లో రామగుండం ఎన్టీపీసీ ప్లాంట్కు అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇంధన సంరక్షణ – పరిశ్రమలు' అవార్డుతో సత్కరించారు, ఇది స్థిరమైన పద్ధతులు, ఇంధన సామర్థ్యానికి దాని తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం. ఈ గౌరవనీయమైన గుర్తింపును కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామగుండం తెలంగాణ కేదార్ రంజన్ పాండుకు అందించారు, ఈ ప్లాంట్లోని శక్తిని ఆదా చేయడంలో ప్లాంట్ యొక్క ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను అభినందించారు . పారిశ్రామిక రంగం, ఇంధన రంగంలో తన స్థాయిని మరింత పెంచుకుంటూ,ఎన్టీపీసీ రామగుండం 'ఎనర్జీ కంపెనీ అవార్డ్ – పవర్' విభాగంలో విజేతగా నిలిచింది, ఇది విద్యుత్ ఉత్పత్తి పరిశ్రమలో దాని స్థిరమైన పనితీరు, నాయకత్వానికి గుర్తింపుగా నిలిచింది. విశ్వసనీయమైన, సమర్థవంతమైన విద్యుత్ను అందించడంలో ప్లాంట్ యొక్క గొప్పతనాన్ని గుర్తిస్తూ, భారత ప్రభుత్వ మాజీ పవర్ సెక్రటరీ అనిల్ రజ్దాన్ ఈ అవార్డును అందించారు. అంతేకాకుండా, 'ఎనర్జీ కంపెనీ అవార్డును పొందడం ద్వారా ఎన్టీపీసీ రామగుండం కూడా పునరుత్పాదక ఇంధన రంగంలో తన పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రదర్శించింది. పునరుత్పాదక', సంప్రదాయ మరియు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో అగ్రగామిగా దాని స్థానాన్ని మరింత పటిష్టం చేసింది. ఈ ప్రతిష్టాత్మక అవార్డులు ఎన్టీపీసీ రామగుండం ఆవిష్కరణ, ఇంధన సంరక్షణ, స్థిరమైన అభివృద్ధికి, విద్యుత్, ఇంధన రంగంలో కొత్త బెంచ్మార్క్లను నెలకొల్పిన అంకితభావాన్ని వివరించారు.

# ఈనెల 28 న మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి సమావేశం

రేపల్లెసెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : చెరుకుపల్లి మండల శ్రీ మోపిదేవి వెంకటరమణరావు అభిమానులకు విజ్ఞప్తి .28-9-2024 అనగా శనివారం సాయంత్రం 3గం ఎ.ఎ లకు చెరుకుపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపం నందు సమావేశము కలదు ఈ సమావేశమునకు మోపిదేవి వెంకటరమణ రావు గారు అధ్యక్షత వహించెదరు. కనుక వారి అభిమానులందరు తప్పక హాజరుకా వలసిందిగా రాజకీయంగా మనవి మనకు వెన్నుదన్నుగా నిలిచిన పెద్దలు మోపిదేవి వెంకటరమణ రావు తో ఇన్నేళ్ళు వారితో కలిసి ప్రయాణం చేశాం.రాజకీయంగా ఆయన గత 40 యేళ్లు అనేక ఎత్తుపల్లాలను చూశారు.కష్టమైన, సుఖమైన ఆయన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతోనే నడిచి ఆ కుటుంబానికి నమ్మకస్తుడు అయ్యారు.గత ఏడాది కాలం నుండి పార్టీలో ఆయనకు ఎదురైనా సంఘటనలు మన కళ్ళారా చూశాం మనందరం.ఆయనకు టికెట్ రాలేదని బాధపడింది మనమే..!ఆయనకు టికెట్ వస్తుందని పోరాటం చేసింది కూడా మనమే..!పార్టీ ఇంకా ఆయనకు టికెట్ ఇవ్వదని తెలిసిన తర్వాత ఎన్నికల ప్రచారం,పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నది కూడా మనమే..!ఇదంతా ఎందుకు చేశాం అంటే మోపిదేవి వెంకటరమణ రావు మన నాయకుడు కాబట్టి.ఇప్పుడు రాజకీయంగా ఆయన మరో పొలిటికల్ రూట్ లోకి వెళ్తున్నారు!కావున ఆయన ఇబ్బందులు,పార్టీ విడడానికి కారణాలు తదితర అంశాలపై మనతో పంచుకోవాలనుకుంటారు.కనుక ఆయన అనేక విషయాలు చెప్పడానికి మన ముందుకు వస్తున్నారు.భవిష్యత్ లో ఆయన వెంట నడిచే వారు నడుస్తారు.?పార్టీని వీడటం ఇష్టం లేని వారు దూరంగా ఉంటారు.ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది..!కానీ ఆయన చెప్పే విషయాలు సమావేశానికి హాజరు అయ్యి వినటమనేది మనం ఆయనకు ఇచ్చే గౌరవం..! అది మన ధర్మం

# గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

## శానిటేషన్, దుస్తులు, కిట్లను పంపిణీ చేసిన ఎంపీడీవో శ్రీనివాసులు



సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : స్వచ్ఛతాహి-సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా డిపిఓ సురేష్ ఆదేశాల మేరకు గురువారం అమరచింత మండల కేంద్రంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య బృందం ఎంపీడీవో గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి స్వచ్ఛతాహిబి సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న గ్రామపంచాయతీ కార్మికులకు శానిటేషన్, దుస్తులు, కిట్లను ఎంపీడీవో శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం,భక్తి కోసం, వెట్టి చాకిరి కోసం, విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నేడు హనుమకొండ న్యూశాయంపేట లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, సత్య శారదా దేవి గార్ల మరియు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రైకర్ కార్పొరేషన్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ తో పోలవరం నియోజకవర్గ టిడిపి నాయకులు



పోలవరం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని కూటమి నాయకులకు కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ ఏపీ స్టేట్ ట్రైకర్ కార్పొరేషన్ చైర్మన్ బొరగం. శ్రీనివాస్ నియమితులైన పోలవరం నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మంగళగిరి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సాలువల తో సన్మానించారు. పోలవరం నియోజకవర్గం అంతటా కూడా టిడిపి నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. నియోజకవర్గ అంతటా కూడా పండగ వాతావరణం కనబరిచింది. బొరగాంశ్రీనివాస్ కి తగిన గుర్తింపు దక్కిందని పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభించిందని పలువురు సీనియర్ టిడిపి నాయకులు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతున్నారని పలువురు అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చైర్మన్ బొరగం శ్రీనివాస్ ద్వారా పోలవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు.

# చరవాణి కార్యక్రమంకి భారీగా స్పందన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .



పోలవరం సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కేంద్ర కార్యాలయంలో రెండవ రోజు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో గురువారం ఉదయం ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన జనసేన పార్టీ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు వినతుల అందించిన వారి సమస్యను సంబంధిత అధికారులకు ఆదేశించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బాధితులు తెలిపిన సమస్యలు నమోదు చేసి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, లీగల్ సెల్ సభ్యులు,జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ విజయవాడ ఈస్ట్ కో ఆర్డినేటర్ రావిపాటి సౌజన్య ,స్టేట్ జాయింట్ సెక్రటరీ సుందరరామిరెడ్డి పాల్గొన్నారు...

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



జూలపల్లి,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెద్దాపూర్ గ్రామంలో గల విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రజక సంఘం అధ్యక్షుడు అరుకోలు ఓదెలు ఆధ్వర్యంలో నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకనాల జ్యోతి బస్, యాదవ సంఘం అధ్యక్షుడు జెకె యాదవ్, మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, అమరగాని లింగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు కనుకయ్య, డైరెక్టర్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు సీపెల్లి గోపాలకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మీ నర్సయ్య, గడ్డమీది శ్రీనివాస్ గౌడ్, రజక సంఘం నాయకులు పున్నం రాజయ్య, మావురం స్వామి, అరుకోలు నర్సయ్య, నాగరాజు,మావురం రమేష్, మహేష్,అరుకోలు ఓదెలు, వెంకటేష్, సంతోష్, బూత్కూరు నరసయ్య, భూమయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు విద్యార్థులు కళా రంగంలోనూ రాణించాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ. అంజయ్య



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : విద్యార్థులు చదువుతోపాటు కళా రంగంలోనూ విద్యార్థులు రాణించవచ్చని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి ఏ. అంజయ్య అన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు కళాశాలలో గురువారం ఏర్పాటుచేసిన (ఫ్రెషర్స్ డే) వెల్కమ్ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని వరద బాధితుల సహాయం కోసం ఈ కళాశాల విద్యార్థులు 36వేల పైచిలుకు విరాళాలు సేకరించి పంపించడం అభినందనీయమన్నారు. ఆపత్కాలంలో ఈ విద్యార్థులు చూపినటువంటి చొరవను ఆయన ప్రశంసించారు. అనంతరం ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు ఉద్యోగాలు వస్తున్నాయని ఇది విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించుకోవాలన్నారు. ఏ రంగమైన



విద్యార్థులు అందులో రాణించాలని అప్పుడే జీవితంలో స్థిరపడతారని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కొత్తకోట, పెబ్బేర్ ప్రిన్సిపాల్ లు నరేంద్ర కుమార్, భద్రసేన్ ,రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి ఎస్, రాజేశ్వరరావు, తో పాటు కళాశాల లెక్చరర్స్ విశ్వేశ్వర్, జమ్మన్న, రాఘవేంద్రరావు శ్వేతా ,వీణ ,లలితమ్మ, కురుమూర్తి, చైతన్య రాణి, పావని, సునీల్, రాఘవేంద్ర, విబి గౌడు, అసిస్టెంట్ రమణమూర్తి ,కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకారం.



మొగల్తూరు,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ముత్యాలపల్లి శ్రీ బండి ముత్యాలమ్మ ఆలయ ఈవోగా కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి బదిలీపై వచ్చిన మోకా అరుణ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ ఇక్కడ ఈవోగా పని చేసిన డి.రామకృష్ణంరాజు నుండి ఆయన చార్జ్ తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి గ్రామస్థులు భక్తులను కలుపుకుని మరింత కృషి చేస్తానన్నారు. ఆయన కు ఆలయ కమిటీ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

# వీరనారి చాకలి ఐలమ్మ కు ఘన నివాళి



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : వెట్టిచాకిరి చేతులతో బంధుకులు పట్టించి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ... ఆ మహనీయుల స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన.. నీలం మధు ముదిరాజ్.. చిట్కుల్లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.. వెట్టిచాకిరి చేతులతో బంధుక్ లు పట్టించి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగదనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ మరియు బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా నీలం మధు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్,ఆంజనేయులు,నారాయణ రెడ్డి, చాకలి సత్తయ్య, చాకలి కృష్ణ,చాకలి బాబు, నర్సింలు, యాదయ్య, కిషోర్,గోపాల్, రజక సంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు.



పొన్నూరు సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం పలువురు వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు జనసేనలో చేరారు. బాలినేని శ్రీనివాస రెడ్డి (ఒంగోలు), సామినేని ఉదయభాను (జగ్గయ్యపేట), కిలారి రోశయ్య (పొన్నూరు)కు పార్టీ చీఫ్ పవన్ కళ్యాణ్ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. వారి వెంట భారీగా తరలివచ్చిన కార్యకర్తలు సైతం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రమణ, కోటా శ్రీనివాసరావు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

## ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం



కోట్ పల్లి, సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని కోటపల్లి శివాలయం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,మహేందర్లు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య పాత్ర పోషించారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మాజీ మత్స్యశాఖ అధ్యక్షులు బందెయ్య, అశోక్, విట్టల్ గౌడ్, చిట్టెంపల్లి సుదర్శన్, లక్ష్మీనారాయణ, దినేష్ కుమార్, బక్కప్ప, చాకలి రమేష్,చాకలి గోపాల్, శ్రీనివాస్, నర్సింలు, రాములు తదితరులు ఉన్నారు.

# చోరీ గ్యాంగ్ ను అరెస్ట్ చేసిన నందిగామ పోలీసులు.



సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 26 : సీపీ రాజశేఖర్ బాబు ఆదేశాలతో, రూరల్ డీసీపీ మహేశ్వర రాజు మార్గ నిర్దేశకత్వం లో నందిగామ సబ్ డివిజన్ ఏసీపీ రవి కిరణ్ ఆధ్వర్యం లో, గత కొంత కాలము గా నందిగామ పోలీస్ స్టేషన్ పరిదిలో దొంగతనాలకు పాల్పడుతున్న, చోరీ గాంగ్ ను అరెస్ట్ చేసిన నందిగామ పోలీసులు నందిగామ పరిధిలో వాహనముల దొంగత నములకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తుల ను నందిగామ పోలీసులు ది. 26-9-2024 వ తేదీన అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక 12 టైర్ల లారీ, ఒక హీరో మోటార్ సైకిల్ , చోరీ నగదును స్వాధీనం చేసుకుని, ముద్దాయిలకు జుడిషియల్ రిమాండ్ కొరకు నందిగామ అదనపు చీఫ్ జుడిశియల్ మేజిస్ట్రేట్ కోర్టు లో హాజరు పరచడమైనది.

## అరెస్ట్ చేయబడిన ముద్దాయిలు చేసిన నేరముల వివరములు.

ది.17-9-24వ తేదీన రాత్రి సమయంలో పై ముగ్గురు కలసి నందిగామ టౌన్, భారత్ టాకీస్ సెంటర్ లోని ఒక కడుతున్న బిల్డింగ్ కాంపౌండ్ యొక్క గేటు తాళం పగల కొట్టి, అక్కడ ఉంచబడిన %ూూ 16 ు+% 4579 నంబర్ గల ఆయిల్ ట్యాంకర్ లారీ ను దొంగిలించి దానిని తీసుకోని వెళ్లి, ది.18-09-2024 వ తారీఖున తెలంగాణ రాష్ట్రం, మధిర దగ్గర లోని, ఎర్రుపాలెం గ్రామానికి వెళ్లి అక్కడ ప్రజలకు ఆయిల్ ట్యాంకర్ లారీ లో ఉన్న ఆయిల్ ను అమ్ముకున్నారు. అక్కడ స్థానిక ప్రజలకు ఆయిల్ ను ప్లాస్టిక్ బకెట్లలో లలో నింపి లీటర్ 50 /- రూపాయలు చెప్పున అమ్మినారు . . 23-09-2024 వ తేదీన రాత్రి నందిగామ దగ్గర లోని, మునగచెర్ల గ్రామము హై వే ప్రక్కన గల ఆహా హోటల్ వద్ద నిలబెట్ట బడిన ఒక టాటా లారీ ని మరలా దొంగతనము తీసుకోని వెళ్లి దానిలో ఉన్న పార్ట్స్ విడి విడి గా చేసి డిస్పోసల్ లో అమ్ముకుందాము అని తీసుకోని వెళ్ళినారు. లారీ ని రికవరీ చేయడమైనది. 16-09-2024 వ తేదీన నందిగామ లోని, పాత బస్ స్టాండ్ వద్ద గల, కొండ హోటల్ ముందు పెట్టిన హీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్ ను దొంగతనం చేసి దానిని వాడుకుంటున్నట్లు చెప్పినారు. సదరు మోటార్ సైకిల్ ను రికవరీ చేయడమైనది. అంతటా నందిగామ సీఐ వై వి వి ఎల్ నాయుడు, ఎస్సై శాతకర్ణి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేయడం ఐనది.

# బుకింగ్ అయిన వెంటనే ఇసుక రవాణాకు చర్యలు తీసుకోండి.

-జిల్లాలో సమర్థవంతంగా ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థ (ఏపీఎస్ఎంఎస్) అమలు

-ఎన్టీఆర్ కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా బుకింగ్ చేసుకున్న వెంటనే సరైన రవాణాతో ఇసుక సరఫరా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని.. ఇసుక రవాణా వాహనదారులతో పటిష్ట సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉచిత ఇసుక విధానం అమలుపై గురువారం కలెక్టర్ జి.సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి గనులు భూగర్భ, రవాణా, ఇసుక లారీల యజమానుల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆలస్యం లేకుండా త్వరితగతిన ఇసుక రవాణా జరిగేలా ఇసుక రవాణా వాహనదారులు జిల్లా యంత్రాంగానికి సహక రించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అత్యంత పారదర్శకంగా జిల్లాలో ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తు న్నామన్నారు. రీచ్ నుండి వినియోగదారుల



ఇంటి వద్దకే ఇసుకను రవాణా చేసిన వాహనాలకు జాప్యం లేకుండా సంబంధిత రుసుమును ప్రభుత్వ నుంచి నేరుగా ఖాతాలో జమచేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇసుక రవాణాకు ఆసక్తి కలిగిన వాహనాలను ఏపీ శాండ్ పోర్టల్లో నమోదు చేసుకోవాలన్నారు. వాహనాలను రిజిస్టర్ చేసుకోవడానికి ఎటువంటి పరిమితి లేదన్నారు. నగరంలోని ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని రాత్రి సమయంలో ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇసుక సరఫరా కేంద్రం నుండి రవాణా జరిగే ప్రాంతం మధ్య దూరానికి సంబంధించిన రవాణా చార్జీలను, నిర్వహణ ఖర్చులను మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ఇసుక రవాణాలో ఇటీవల తీసుకున్న నిర్ణయాలు, బుకింగ్ అనంతరం ఇంకనూ సరఫరా చేయాల్సిన ఇసుక రవాణా, ఫెసిలిటేషన్ కేంద్రాలలో గుర్తించిన సమస్యలు, ఐ వి ఆర్ ఎస్ రిపోర్టు స్టేటస్, జీఎస్టీ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు వీరాస్వామి, ట్రాఫిక్ ఏఎస్పీ ప్రసన్నకుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె.వెంకటేశ్వరరావు, పీవీ రమణారావు, శాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నారు.

# జిల్లాస్థాయి వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ పోటీలకు సెలెక్ట్ అయిన కాత్రావులపల్లి హై స్కూల్ బాలికలు, బాలురు



కాకినాడ జిల్లా, జగ్గంపేట,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : జగ్గంపేట మండలం కాత్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నియోజకవర్గస్థాయి వాలీబాల్ సెలక్షన్స్ లో జిల్లాకు ఎంపిక అవడం జరిగినది. అదేవిధంగా బాలుర విభాగంలో షటిల్ బ్యాడ్మింటన్ కు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగినది. కోకో లో కూడా ఒక అమ్మాయి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస రావు అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుంకర రవిబాబు, వైస్ చైర్మన్ లోవరాజు విచ్చేసి జిల్లాస్థాయిలో వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ లకు సెలెక్ట్ అయిన బాల బాలికలను మెడల్స్ తో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్న మీరు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనపరిచి కాత్రావులపల్లి హై స్కూల్ పేరు ప్రఖ్యాతలు రాష్ట్ర స్థాయిలో తీసుకురావాలని వారు ఆకాంక్షిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్ శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయిని శిరీష, హై స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్ ను ప్రారంభించిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య



,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : నందిగామ పట్టణంలో గురువారం మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్ ను మెప్మా మహిళలు ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాల్ ను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతుల మీదుగా కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, కూటమినేతలు పాల్గొన్నారు. అనంతరం అక్కడున్న వసువులను షాపింగ్ చేశారు. ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు.

# ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు పెడతాం.



పొన్నూరుసెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం లో శ్రీ చైతన్య పాఠశాలకు వెళ్లే రహదారిలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భాషా తెలిపారు. ఇటీవల పాఠశాల ప్లే గ్రౌండ్ కు మట్టిని తోలించామని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొద్దిపాటి మట్టి రోడ్డుపైకి జారి ప్రజలకు కొంత అసౌకర్యం కలిగించిన మాట వాస్తవమేనని తెలిపారు. సిబ్బంది చేత మట్టిని సరి చేయించి రోడ్డు శుభ్రం చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# చదువుతోపాటు క్రీడలు అవసరం

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ఎన్టీఆర్ జిల్లా, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నా రు. గురువారం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలవల్ల ఉజ్వల భవిష్యత ఉంటుందన్నారు. కబడ్డీ, కోకో,వాలీబాల్, బ్యాడ్మెంటన్, యోగ, చెస్ మరియు అథ్లెటిక్స్ ప్రధానంగా నిర్వహించబడుతున్నాయని ఆటల పోటీలకు మండల నియోజకవర్గ స్థాయిలో 400 మంది క్రీడాకారులు రావడం సంతోషంగా ఉందన్నారు అందరికీ అభినందనలు తెలియజేశారు.



ఒలంపిక్స్ లో భారతదేశానికి పథకాలు రావడం గర్వకారణమని అదే స్ఫూర్తితో అందరూ క్రీడల్లో రాణించాలని ఆశభావం వ్యక్తం చేశారు. తొలుత జట్ల క్రీ డాకారుల నుంచి అతిథులు గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు అపవిత్రత కారణంగా వెంకటేశ్వర స్వామి వారికి జగ్గంపేట యతిరాజ్ మండలి ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : స్థానిక సర్వీస్ రోడ్ లో గల కొత్త కొండబాబు శ్రీ కాంప్లెక్స్ ఆవరణలో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం లడ్డూ అపవిత్రతకు గురైన కారణంగా జగ్గంపేట ఆర్యవైశ్య మహిళా మండలి, యతిరాజ్ మండలి ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించి 68 సర్గలు పఠనం చేసి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా కొత్త మాధురి రత్న ఆండాళ్ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో అపశృతి చోటు చేసుకున్న కారణంగా స్వామివారి పవిత్రతకు భగ్నం కలిగిన కారణంగా జగ్గంపేట ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో సుందరాకాండ పారాయణం నిర్వహించి స్వామివారికి క్షమాపణ కోరుతున్నామని లడ్డును అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించి తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను ప్రతి ఒక్కరు కాపాడే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త చంద్రిక, అప్పన రజిని, బొండాడ సౌమ్య, కొత్త సాయి లక్ష్మి, బోండా సుభద్ర, దారా శ్రీలక్ష్మి, కొత్త సుభాషిని, కొత్త రజిని, మాతంశెట్టి లావణ్య జగ్గంపేట ఆర్యవైశ్య మహిళా మండలి, యతిరాజ్ మండలి, వాసవి మహిళా సభ్యులు కూడా పాల్గొన్నారు.

# ఐలమ్మ 129వ జయంతి పువ్వుల మాలలతో ఘననివాళి,



పటాన్చెరు నియోజ కవర్గంసెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పట్టణంలోని సండే మార్కెట్ వద్ద చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పుర స్కరించుకొని, కాంస్య విగ్రహానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం సర్కారును ఎదిరించి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె చేసిన పోరాట ప్రతిమ నేటి తరం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. త్వరలోనే చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చుట్టూ ముట్టు కంచెను పెడతామని ఆదర్శ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, గడ్డం కుమార్, శ్రీనివాస్, నరసింహ, జంగయ్య, దిలీప్ సింగ్, రవి, ఎల్లేష్, రాజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత పై పోటీలు



నార్పల సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : మండలంలోని దుర్గం ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రతపై వక్తృత్వపు, వ్యాసరచన పోటీలు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగార్జున రెడ్డి, ఉపాధ్యాయులు ఇందిర, వెంకటేశులు, వెల్ఫేర్ అసిస్టెంట్ లోకేష్, అంగన్వాడి టీచర్ బాలమ్మ పాల్గొన్నారు.

# 100 రోజుల్లోనే అద్భుతమైన పాలన అందించాం..

రంప యర్రంపాలెం గ్రామ అభివృద్ధికి 50 లక్షలు శాంక్షన్ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



తూర్పుగోదావరి జిల్లా, గోకవరం,సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అద్భుతమైన పరిపాలన అందించారని, “ఇది మంచి ప్రభుత్వం” అని ప్రజలే చెబుతున్నారని శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ తెలిపారు. గురువారం గోకవరం మండలం, రంప యర్రం పాలెం గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద “ఇది మంచి ప్రభుత్వం” కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసి ఇంటింటికి స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంప యర్రం పాలెం గ్రామ అభివృద్ధికి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతులు కల్పించడానికి 50 లక్షల రూపాయలు శాంక్షన్ చేస్తున్నానని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి రూ.250 లెక్కన ఫించను పెంచారని, కానీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఇచ్చిన మాటని తప్పకుండా ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని అన్నారు. ఇందులో భాగంగా రూ.3 వేలు పింఛన్లు రూ.4 వేలకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. అదే విధంగా నిరుద్యోగు యువత కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16437 మందికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 1వ తేదీనే ఉద్యోగస్తులందరికి జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఏరోజు జీతాలు పడుతాయో తెలియని పరిస్థితిలో ఉద్యోగులు పని చేశారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఖజానా ఖాళీ అయినా, రూ.10 లక్షల కోట్లు అప్పులో ఉన్నా, 1వ తేదీనే ఉద్యోగులకి జీతాలు, ఫించను దారులకు ఫించన్ల పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని ప్రశంసించారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నారన్నారు. పేదవాడు 5 రూపాయలకే కడుపు నిండా భోజనం చేసే అన్న క్యాంటీన్లను మూయించి 2 లక్షల 25 వేల మంది పేదల నోటికాడ కూడు తీయించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అయితే చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నక్యాంటీన్లను రీఓపెన్ చేసిన ప్రభుత్వం తమ కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ఇలా అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అద్భుతమైన పరిపాలన అందించారని తామంతా సంతోషంగా ఉన్నామని ప్రజలే చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రంప యర్రంపాలెం, నాయకులు, ప్రజలు గోకవరం మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు నష్టపరిహారం అందించిన ప్రభుత్వం.



పొన్నూరు సెప్టెంబర్ 26 (జనం రిపోర్టర్) : కూటమి శ్రేణులు చెప్పిన మాట ప్రకారం వరద ప్రవాహంతో పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించిందని పొన్నూరు కూటమి శ్రేణులు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం తెదేపా కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు.పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించిన కూటమి ప్రభుత్వం, చరిత్రలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ఒక హెక్టార్ కు రూ .25 వేలు ఆర్థిక అందిస్తామని ప్రకటించిన సీఎం,డిప్యూటీ సీఎం నారా చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు పొన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రతి గ్రామాన్ని సందర్శించి నష్టపోయిన ప్రతి రైతును పరామర్శించి, ప్రతి పొలాన్ని సందర్శించారు నష్టపోయిన ప్రతి ఎకరాన్ని నమోదు చేయించి నేడు రైతులకు పంట నష్టపరిహారం అందించేలా చేశారన్నారు. మండలంలోనే 8400 ఎకరాలపైగా పంట నష్టం ఏర్పడిందని, 5026 మంది రైతులు నమోదు చేయించుకున్నారని రైతుల ఖాతాలలో సుమారుగారూ .8,20,40,000/-కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం ఎలక్షన్ కోడ్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, సౌపాటి వెంకట్రావు, బుడ్డా బిరయ్య, నిమ్మగడ్డ వెంకట ధర్మరావు, తోట రాధాకృష్ణమూర్తి, పాల్గొన్నారు.

